REGD. NO. M. 3152 ప్రతి 3 అణాలు ESDT. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 22
★
1—6—51
శుక్రవారం

మేనేజింగ్ ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# కృష్ణబోర్డులో ప్రజాపార్టీబలం!

## మంత్రిగారి కుమారుని పెళ్లితో కనుమూరు రెండింతలైంది!

ఊరుమీద ఊరుపడినా కరణంమీద కాపు పడదని సామెతగాని చంద్రమౌళి గారి కుమారుని పెళ్లికి కనుమూరుగ్రామం కనీసం రెండు రెట్లయినా పెరిగేట్టు కనపడుతుంది. సంతోషించవల్సిన విషయం ఏమంటే అన్నిటిలోవలెనే స్వతంత్రభారత దేశంలో - అంటే యిండిపెండెంటు ఇండియాలో - మంత్రిగారి కొడుకు పెళ్లి "స్టేట్ ఫెస్టివల్" ("రాష్ట్రీయోత్సవం") గా చేసుకోనే భాగ్యాన్ని యింకోసారి ఆంధ్రదేశమే కొట్టేసిందని; ఈ విధంగా జరగడానికి చరిత్రకారులకు జ్ఞాపకమున్నంతవరకు- సాధారణంగా వుండదు - ఇదే ప్రప్రథమమని గుర్తించుకోవాలికూడా యీసందర్భంలో.

విచారించ తగ్గదేమంటే కాశేశ్వరరావు గారి వరకట్నం నిషేధంబిల్లు శాసనము కాలేదని. అయివుంటే వధునికి 40,000 రూపాయల కట్నం కన్యాదాతలు యివ్వడానికి వీలుపడేది కాదు కదా యని శుద్ధఆంధ్రత్వముగా బాధపడే వారలే తులున్నారంటే ఆశ్చర్యపడ వల్సినదేమీలేదు.

ఇంతకూ పెళ్లికి ఏర్పాట్లు చకచకా జరిగాయి. చంద్రమౌళితో సంబంధమంటే మంత్రిగావున్న యీరోజుల్లో సామాన్యకుటుంబీకులకు తెల్లఏనుగు (ఐరావతం) ను కట్టుకోవడమే అవుతుంది. అటుకూడా సరియైన రీతులే. కంకణాలదేతులు కలిస్తే నే నిశ్చయతాంబూలాలు చెలరేగేది. మొత్తం పెళ్లిఖర్చు వరకట్నంతో సహా 60 వేల వరకు కనీసంపోగలదని యింటో పదివేల దాకైనా ఖర్చుకు పెళ్లికూతురువారు సిద్ధంగావున్నారని తెలుస్తోంది.

కనుమూరు జనాభా 4 వేలమంది సుమారుగా వుంటారని, పెళ్లికివచ్చే అతిథులు అంతకు తక్కువసంఖ్యవుండదని అంటున్నారు.

—కొరవ ఆఖరు పేజీలో

### కాశేశ్వరరావు ప్రచారం

కాంగ్రెసుఅభ్యర్థిగా మిమ్ము కాదని కాంగ్రెసు ప్రతిష్టకు లోపం కలిగించమని సంజీవరెడ్డిగారు గత ఆంధ్రప్రదేశ్ కార్యవర్గం సమావేశంలో హామీ తీసకిచ్చారని అందుచేత విజయవాడనుండి రానున్న ఎన్నికలలో చిట్టికి స్థానము లేకపోవుటేగాక, తాను అభ్యర్థికావడం నిశ్చయమని కాశేశ్వరరావుగారు అంటున్నారట వెళ్ళిన ప్రతివారితోను.

విజయవాడ, పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసువలలో చిట్టిగారి నాయకత్వం, కళా విశాఖకు అయిదోతేదీన వచ్చినప్పుడు తేలిపోతుందని అంటున్నారుకూడా. అంతవరకు కాశేశ్వరరావుగారు తమ ప్రచారము ఆపుతే బాగుండును.

### చిట్టిగారి ప్రతిజ్ఞ!

❊

కాశేశ్వరరావో, కాకాని వెంకటరత్నమో తానో - ఎవరు కావాలనో తేల్చేలోగా వరకు ఆంధ్రరత్న భవనం ఛాయలకైనా పోవల్సిన అవసరంలేదని, పోనని చిట్టిగారు శపథం పట్టేరని అనుకుంటున్నారట, నిజమేనా? దీనంతటికి కారణం సంజీవరెడ్డిగారి రాష్ట్రకాంగ్రెసు పశ్చిమ కృష్ణాజిల్లా, విజయవాడలవరకు తన నాయకత్వమును శాశ్వతంగా అంగీకరించడం లేదట. రంగా, ప్రకాశంగారల మంత్రివర్గాన్ని దుమ్మెత్తి పోస్తున్న శ్యాము దాని నంటిపెట్టుకున్నందుకు చిట్టిగారు కోరుకున్న ప్రతిఫలమిదే!

## మెజారిటీ కాకానినే సమర్థించింది

[మా విలేకరి.]

కృష్ణాజిల్లాలో ప్రజా పార్టీ అనుచరులు మొట్టమొదటిసారిగా యీ వారంలో పరాజయాన్ని పొందారు కృష్ణాజిల్లాబోర్డుమీటింగులో. మొదట్లో పశ్చిమ కృష్ణాజిల్లాను, తర్వాత గత వారంలో తూర్పు కృష్ణాజిల్లాను రంగాగారు పర్యటించి చేసినకృషి అంతా తేలిపోయింది.

కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్ష పదవినుండి కాకాని వెంకటరత్నంగారిని దింపాలని కృష్ణాజిల్లా ప్రజాపార్టీవాదుల మొదటి నిర్మాణ కార్యక్రమం. దానికి బొద్దవాల్చయ బ్రహ్మ దుగ్గిరాలవారి నాయకత్వాన అధ్యక్షపదవికాశించి విఫలుడయిన అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు నాయకుడు, బోర్డు ఉపాధ్యక్షుడు

—కొరవ ఆఖరు పేజీ

## విశాఖ వుపఎన్నిక వాయిదా పడుతుందా? కాంగ్రెస్ అభ్యర్థి

విశాఖపట్టణం నియోజకవర్గంనుండి తెన్నేటివారి స్థానంలో ఏర్పడిన శాసనసభ్యత్వం ఖాళీకై ఎలక్షనుకు కాలవ్యవధి పొడిగించబడుతుందని, తెన్నేటి ప్రజాపార్టీ అభ్యర్థి కావడంలో ఏ సందేహంలేదని, పోతే కాంగ్రెసు అభ్యర్థిగా ఏ సందేహం లేకుండా తెన్నేటిని కొట్టడానికి 1921 నుంచీ కాంగ్రెసులో వుంటూవచ్చిన కంచాలం పర్వేశ్వరశాస్త్రి గారు గాని, డాక్టరు యమ్. వి. కృష్ణారావు గారు గాని కావచ్చునని, పర్వేశ్వరశాస్త్రి అభ్యర్థికావడాని కెక్కువ ఛాన్సులున్నాయని అభ్యర్థి ఎవరైనా పట్టాభిరామిరెడ్డి, భాగవతరావుగార్లు సహకరించగల మన్నారని అందుచేత కాంగ్రెసు గెలుపు తప్పదని రాష్ట్ర కాంగ్రెసు వర్గాలలో అంటున్నారు.

విశాఖపట్టణం జనరల్ బాడీ సమావేశ సందర్భంలో యీవిషయం చర్చించ బడవచ్చునంటున్నారు.




గొప్ప సినిమానటుల నాటకప్రదర్శనము

9—6—51 రాత్రి 10 గం||కు శనివారం

గూడూరు S.R.A. టాకీస్‌లో

## చింతామణి

రేలంగి, కనకం, నల్లరామమూర్తి

హరికథ - రామకృష్ణశాస్త్రి - జానకీదేవి - హెచ్. వి. పలపతిరావు

రేట్లు: రూ 10, 5, 3, 2.



# "ప్రతి మార్కెట్‌లో లైసెన్సు పొందిన తూకంవేసే వ్యక్తులు తయారుగా వుండవలెను"

కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణల నివేదికనుండి ఇంతవరకూ నాలుగు అధ్యాయాలూ, అయిదో అధ్యాయంలో ముఖ్యాంశ భాగం ప్రకటించబడింది, వచ్చేవారంతో అయిదో అధ్యాయం పూర్తిఅవుతుంది.

అయిదో అధ్యాయంనుంచి ఇంతవరకూ ప్రకటితమైన వ్యాసాలలో రైతుల ఋణ గ్రస్థతనుగూర్చి, తన్నివారణోపాయాలనుగూర్చి, అనుసరణీయమైన మార్కెట్ వ్యవసాయ కృషి దృక్పథంగూర్చి విపులంగా చర్చించబడింది.

పోయినవారం 'మార్కెటింగ్' అనే అంశం గురించి కొంత చర్చించబడింది. దాని తరువాయి ఈ వ్యాసం... — ఎడిటర్.

రోడ్ల సౌకర్యాభివృద్ధి నిమిత్తం లోకల్ బోర్డులకుయిచ్చే సహాయగ్రాంటుల (గ్రాంట్సు ఇన్ ఎయిడ్) విషయంలో ఉదారవిధానాన్ని అనుసరించాలి. అమెరికాలో లక్ష జనాభాకు 2,500 మైళ్ల రోడ్లుంటేఖవుండగా, మనభారత దేశంలో 56 మైళ్లుండునన్న మాత్రమే వున్నది.

అమెరికా మొత్తం 2,85,000 మైళ్ల పొడుగు గల్గిన రోడ్లలోకూడా 85,000 మైళ్లు—అనగా నూటికి 30 పాళ్లు మాత్రం అన్ని ఋతువులలోనూ మోటారు ప్రయాణానికి వీలువున్నాయి. ప్రయాణానుకూలమైన ఋతువుల్లో ఉపయోగపడే రోడ్లు 1,00,000 మైళ్ల పొడుగున్నాయి. పోతే, మిగిలినవన్నీ నిరుపయోగమే. ఇంగ్లాండులో ఒక్క చదరపుమైలు విస్తీర్ణానికి 2 మైళ్ళు, జపానులో 4.4 మైళ్లు పొడుగుగల రోడ్లు వుండగా, ఇండియాలో 0.24 మై. మాత్రం

టాక్సు' తాకిడి వాళ్లనెత్తికెక్కి పడుతుంది.

మార్కెటింగ్ వార్తలను ఇంకా వక్కగా వ్యాపింపజేయడంవల్ల ఉత్పత్తి ఉత్సాహం పెంపొందడమేగాక, భారత వ్యవసాయదారులు

కొంత విలువైనపని చేస్తున్నారు. కేంద్రప్రభుత్వ కృషికి రాష్ట్ర, సంస్థానప్రభుత్వాలు చేయూత నిస్తున్నాయి. కానీ చేయవలసింది ఇంకా చాలావున్నది. మార్కెటింగ్ డిపార్టుమెంటును, తదితర బోర్డులు, డిపార్టుమెంటుతో పాటు ల్యాండు కమీషను అధికారం క్రింద వుండాలని నాలుగో అధ్యాయంలో మేము సిఫారసుచేశాము.

ప్రమాణ తూకపురాళ్ళు, కొలత పాత్రలు లేకపోతే, మార్కెటింగ్ వార్తలు ప్రకటించడం రైతులకు నిరుపయోగంగా పరిణమిస్తుంది. ప్రమాణతూకాలు, కొలతలకోసం భారత ప్రభుత్వం 1936 లో ఒక చట్టం ప్యాసుచేసింది వాస్తవమే. అయితే రాష్ట్రప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోకపోతే ఈ చట్టం నిరర్థకమే అవుతుంది, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలను పూనుకోవాలని మా సిఫారసు.

క్రమబద్ధమైన మార్కెట్ల నిర్మాణాన్ని మేము సిఫారసుచేశాము, కానీ ఇది జరగడానికి కొంతకాలం పడుతుంది గనుక, ఈలోగా, ప్రతి మార్కెటులోనూ లైసెన్సు పొందిన తూకంవేసే వ్యక్తులు గ్రామాలలో తయారుగా వుండాలని, ఒక 'లా' ప్యాసు చేసినట్లయితే రైతుకు కొంత మేలుకలిగించవచ్చు. ఇక్కడే, ప్రమాణతూకాలు, కొలతలు లేక, సామాన్యమైన లెక్కలుకూడా చేయడం చేతరాని నిరక్షరాస్యులైన రైతులు వర్తకులచేత నిరాఘాటంగా దోపిడిచేయబడుతున్నారు. (సశేషం)

## వాకాటి వీరారెడ్డి ధర్మసత్రం

*

వాకాటి వీరారెడ్డిగారు గత నెల 16 వ సాయంత్రం నెల్లూరుకువచ్చి 23 తేది ఎక్స్ ప్రెస్‌లో మద్రాసు వెళ్ళిరి. అప్పటికే మద్రాసులో రోగులబాధ విపరీతంగావుండుటచే వారు వెళ్లవలసివచ్చినది కాదు. త్వరలో నే వారు తిరుగావచ్చి పనిపూర్తి చేసికొని పోవలసియుండును. ఆ వారం దినముల చందాల పట్టీవివరం:—

| | |
|---|---|
| శ్రీ ఇందుపూరు బుజ్జమ్మగారు | 6000 |
| ,, రేబాల చిన్నసుబ్బరామిరెడ్డి | 5000 |
| ,, మేనకూరు బలరామిరెడ్డి, దశరథరామిరెడ్డి. | 5000 |
| ,, రేబాల సుబ్బాలమ్మ | 5000 |
| ,, మాగుంట కోటారెడ్డి | 5000 |
| ,, నెల్లూరు పట్టాభిరామిరెడ్డి | 5000 |
| ,, నెల్లూరు వెంకటరెడ్డి | 5000 |
| ,, సన్నపురెడ్డి కృష్ణారెడ్డి | 5000 |
| ,, సూరకలపాటి వెంకారెడ్డి | 5000 |
| ,, సిద్దవరపు పిచ్చిరెడ్డి | 5000 |
| ,, వేలూరు సంజీవప్ప నాయుడుగారు | 5000 |
| ,, తిక్కవరపు రామచంద్రారెడ్డిగారు | 3000 |
| ,, నాగారెడ్డి వెంకటరమణారెడ్డి | 2000 |
| ,, బక్కా శేషమ్మ | 2000 |
| ,, సన్నపురెడ్డి సుబ్బరామిరెడ్డి | 2000 |
| ,, పానకా చంద్రశేఖరరెడ్డి | 2000 |
| ,, వండిపాటి సుబ్బరామిరెడ్డి | 2000 |
| ,, తిక్కవరపు కృష్ణమ్మగారు | 1500 |
| ,, దేవిరెడ్డి రామచంద్రారెడ్డి | 1000 |
| ,, శేలూరు రమణారెడ్డి | 1000 |
| ,, పుచ్చలపల్లి వెంకటకృష్ణారెడ్డి | 1000 |
| ,, రేబాల సుందరరామిరెడ్డి | 1000 |
| ,, ములుమూడి ఆదిశేషారెడ్డి | 1000 |
| ,, మారంరెడ్డి రామిరెడ్డి | 1000 |
| ,, కాటంరెడ్డి రామిరెడ్డి | 1000 |
| ,, వేణుంబాక సుబ్బమ్మ | 1000 |
| మొత్తం రు | 78500 |

పై మొత్తాలలో శ్రీ మాగుంట కోటారెడ్డిగారు 5 వేలు, బక్కా వెంకటశేషమ్మగారు 2 వేలు, శ్రీతిక్కవరపు కృష్ణమ్మగారు 15 వందలు, పుచ్చలపల్లి వెంకటకృష్ణారెడ్డి, శేలూరు రమణారెడ్డి, ములుమూడి ఆదిశేషారెడ్డి, వేణుంబాక సుబ్బమ్మగారు, వీరా ఒకవెయ్యి, మొత్తం 12,500 వసూలయినది. ఇదిగాక అయాచితంగా, శ్రీతిక్కవరపు రంగా, కొత్తవ్యాపారమొనసగిన వై. వి. రెడ్డిగారు రు500లుకూడా కలిపితే రు13,000లు వసూలన్నమాట. తక్కిన వారలుకూడా త్వరలో సొమ్ము సంగిపాయాలవలెదరుగాక!




# వ్యాపారస్తుల దోపిడీనుండి రైతు రక్షణకు కుమరప్పకమిటీ సూచన

వున్నవి. కనుక రోడ్లఅభివృద్ధి ఇండియాలో వెంటనే జరగవలసివున్నది. ఎందుచేతనంటే, ఆల్కహాల్ శక్తితో నడపబడే తేలిక మోటార్ ట్రాన్సుపోర్టు సౌకర్యం ఏర్పరచి, ఎక్కువ రోజులుంటే చెడిపోయేవస్తువులకు అత్యవసరమైన సత్వర రవాణావసతిని కలిగించవచ్చు.


నిలవచేయదగిన ధాన్యాదులకు (Cash crops) ధాన్యాగారసౌకర్యం, నిలవవుంటే చెడిపోయేవాటికి 'కోల్డు స్టోరేజి' డిపోలు వెంటనే ఏర్పాటుచేయాలి. ఇప్పట్లో ఈ'కోల్డు స్టోరేజి' డిపోలు చాలాకొద్దిగా, బొంబై, కలకత్తావంటి పోట్లలో వున్నాయి.

మునిసిపాలిటీలు వ్యవసాయదారులమీద విధిస్తున్న అక్ట్రాయ్ లేక నిర్ణీతకాలంలో చెల్లిస్తుండవలసిన పన్నును రైతు శ్రేయస్సుదృష్ట్యా సవరించాలి. నగరాలకువచ్చే వస్తువులమీద పన్ను వేసేబదులు, మునిసిపల్ హద్దులుదాటిపోయే వస్తువులపైన పన్ను వేయాలి. నిర్ణీతగడువుల్లో చెల్లించవలసిన ప్రస్తుత పన్నుపద్ధతి 'పట్నవాసం వారికోసం పల్లెటూరి జనాన్ని పన్నుమ్రోయమనడమే అవుతోంది' అని రూరల్ మార్కెటింగ్ అండ్ ఫైనాన్సుకు సంబంధించిన నేషనల్ ప్లానింగ్ కమిటీవారు చెప్పినదానితో మేము సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం. గ్రామంలోని పదార్థాలను గ్రామంలోనే వుంచేటందుకు ఈ టర్మినల్ (గడుపుకాలంలోచెల్లించే) పన్ను తోడ్పడగలదని కొందరు భావించవచ్చు. దారిద్ర్యంపాలైన రైతులు తమదగ్గరున్న ధాన్యం అమ్ముకోవలసి వస్తుంది. అదీ తక్కువ ధరకు అమ్ముకోవాలి. ఎందువల్లనంటే వాళ్లకు బేరమాడగలశక్తి తక్కువగనుక 'టర్మినల్

ఇంకా ఎక్కువధరలు సంపాదించే అవకాశం ఏర్పడుతుంది. భారత ప్రభుత్వంయొక్క సెంట్రల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డిపార్టుమెంటువార్లు 1935 నుంచీ ఈ విషయంలో

జర్మన్‌మేక్, 30 H. P క్రూడాయిల్

స్టేయర్ ట్రాక్టర్లు



ఎకరా దున్నుటకు రు 0—13—7 లు మాత్రమే:

వివరములకు . దిమా వ్రాయండి

స్టాండర్డు ఆటోమొబైల్సు,

సంతపేట : : నెల్లూరు

# చిత్రజగత్

## ‘పేరంటాలు’ జాతకం ఎలావుంది?

డైరెక్టర్ గోపీచంద్ కుడా ధైర్యంగాల్లే దంటే నమ్మండి, పేరంటాలు విడుదలైన మరు నాడే ఒక జ్యోతిష చక్రవర్తి వద్దచేరి తారాబల చంద్రబలాలు పరిశీలించుకొన్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

“పేరంటాలు” మొన్న 25 తేదీ 18 సెంటర్లలో మాత్రం విడుదలైంది. జూన్ ఒకటో తేదీ నాటికి ఇంకా 9 సెంటర్లలో విడుదల చేస్తారట. మద్రాసులో వచ్చేరిపోర్టులు విజయ సూచకంగా వున్నాయి. మహిళాలోకం, ‘తప్పక చూడతగినది’ (శ్రేష్ఠమైనదని) అంటే మాన్ బాగా ఆనందిస్తున్నారట.

◆ ◆ ◆

### తమిళ ‘పాతాళభైరవి’

తమిళంలో తయారైన “పాతాళభైరవి” మద్రాసులోనూ కొన్ని తమిళకేంద్రాలలోనూ విడుదలైంది. చాలాబాగా నడుస్తూంది. ఆంధ్రదేశంలోకంటే అరవ భూమిలో ఎక్కువగా దైత్రయాత్ర సాగిస్తుందని నమ్మకంగా అనుకోవచ్చు.

జై విజయా! జై పాతాళభైరవి! జై కే. వి. రెడ్డి!

◆ ◆ ◆

### స్వాతివారి “రూపవతి”

జానపదచిత్రం అనుకున్నాం కానీ- మంచి డిటెక్టివ్ స్టోరీ అని తెలిసింది. తమ్మూ వస్యయంతో చాలా చక్కగా తయారైందనీ, అందుకు కారణం మిస్టర్ ప్రభాకరరావుగారి ప్రతిభేనని అభినందన పుష్పాలు వెదజల్లుతున్నారు. ఈ మాసాంతానికి షూటింగు పూర్తి అవుతుంది. జూన్‌లో విడుదల చేయాలని ప్రొడ్యూసర్ల సంకల్పం.

◆ ◆ ◆

### సేలం మాడ్రన్ థియేటర్సు చిత్రంలో నారాయణరావ్

సేలంలో వున్న తమిళ సినిమా కంపెనీ- మాడ్రన్ థియేటర్సువారు తమిళంలో తయారు చేసిన “దేవకి” అనే సాంఘిక చిత్రంలో నటించడానికి శ్రీ సి. హెచ్. నారాయణరావును బుక్ చేశారు- ఈ చిత్రంలోకి శ్రీ టి. వి. రమణారెడ్డినికూడా తీసుకొన్నారు. వి. యస్. సరోజ అనే తమిళనటి తెలుగులోకూడా నటిస్తుందట. ఈమె ఇదివరకు తెలుగు “బ్రహ్మరథం”లో నటించినపుడు విన్న తెలుగు ఇంకా చెవుల్లో బాధపెడుతూనేవుంది గదండీ!

### ‘పేరంటాలు’ సమీక్ష వేరొకచోట

## సినిమా వార్తలు

### సినిమా టెక్నీషియన్ల సంఘం

ఈ సంవత్సరం, సినిమా టెక్నీషియన్ల సంఘానికి అధ్యక్షునిగా శ్రీ కె. రామనాథ్ గారిని ఎన్నుకొన్నారు. వైస్‌ప్రెసిడెంట్లు శ్రీ హరిబాబు, శ్రీ ఏ కృష్ణన్‌గారలు. కోశాధికారి శ్రీ సి. వి. రామకృష్ణన్‌గారు. గౌరవ కార్యదర్శులు శ్రీ యస్. కృష్ణస్వామి శ్రీ జి. యన్. నారాయణరావు. కార్యవర్గసభ్యులు - రజనీకాంతప్రసాద్, కె. రామచంద్రన్, మారుతీరావు, యం. నటరాజన్, బిందుమాధవన్, ఆర్. రామమూర్తి, డా॥ పి. వి. పతి, వి. రామస్వామిగారలు.

గత సంవత్సర అధ్యక్షుడు శ్రీ యల్. వి. ప్రసాద్‌గారు, సినిమా టెక్నీషియన్ల సంఘపు 9 వ సంవత్సరపు సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ టెక్నీషియన్ల తమ అభివృద్ధి నిమిత్తమూ, ఫిలిం పరిశ్రమాభివృద్ధి నిమిత్తమూ ఒక పంచవర్ష ప్రణాళికను తయారుచేసుకోవాలని ఉద్బోధించారు. ఆర్థికంగా ఫిలిం పారిశ్రామికుల స్థితి బాగితేకేగానీ, సినిమా పరిశ్రమయొక్క సాధారణపరిస్థితి బాగుపడదన్నారు. టెక్నీషియన్లలో ఐకమత్యము అవసరమన్నారు.

••• ••• •••

### ఆహుతైన ఫిలిములు

ఈనెల 27 సాయంత్రం మద్రాసు సుంకం రాకలో ఎందువల్లనో అగ్నిప్రమాదం సంభవించటం మూలాన, “మాతృభూమి” “ఆపద్భూతి” అనే చిత్రాలలో కొన్ని పోర్షన్లు తగలబడిపోయాయి. ఆ ఫిలిములను పెట్టిన గదిలోనే ఒక తుక్కుకూడా వుండేనది- మంటలోపడి వచ్చింది!

నష్టపడ్డ ఆస్తివిలువ రు 9 వేలని అంచనా వేయబడింది.

## ప్రపంచంలోకల్లా ఉత్తమ సినిమానటి బెట్టీ డేవిస్

✻

ఇటీవల కేన్స్(ఫ్రాన్సు)లో జరిగే చలన చిత్రోత్సవంలో 1950 సంవత్సరానికి బెట్టీ డేవిస్ ఉత్తమ నటిగా ప్రకటించబడింది. అమెరికా నాటకరంగంలో జీవితం గురించిన ‘ఆల్ అబౌట్ ఈవ్’ అనే హాస్య ప్రధానచిత్రంలో ఆమె ప్రదర్శించిన నటనాచాతుర్యానికి ఆమె కాబహుమతి యివ్వబడిందట.

## ‘మానవతి’లో నారాయణరావు ‘నవరత్నాలు’కు బాక్సాఫీస్ నవ్వా?

ఇటీవల నారాయణరావు ‘మానవతి’లో మంచి నిలిపివేయబడ్డట్లు కొన్ని వదంతులు చెలరేగుతున్నాయి. నిలిపివేయబడటం అబద్ధం కానీ ప్రొడ్యూసర్ శంకరరెడ్డిగారికి నారాయణరావుగారికీ మధ్య కొంతవివాదం వచ్చిన మాటమాత్రం నిజం. తత్కారణంగా నారాయణరావుగారు ప్రస్తుతం ‘మానవతి’ షూటింగుకు వెళ్లడంలేదు. ఆయన పోర్షనులేని ఇతర సీన్సులన్నీ యథావిధిగా షూటింగు జరిగిపోతున్నాయి.

నారాయణరావుదితప్పా? లేక శంకరరెడ్డి వల్లనే తప్పిదంజరిగిందా? సవివరంగా వచ్చే వారం ‘జమీన్‌రైతు’ “చిత్రజగత్”లో చదవండి.

◆ ◆ ◆

బాక్సాఫీస్ నవ్వుతుందోలేదో ముందే తెలుసుకుందామని కాబోలు ఇటీవల ఈ చిత్రాన్ని వేసి చూసుకొన్నారు, “అదృష్టదీపుడు” కంటే చాలా బాగువుందనీ, దీని కేం; ఫస్టుక్లాసుగా పోతుందనీ తీర్మానించుకొన్నారట!


## స్కూళ్లు తీసేసమయం!

మీ ఆడపిల్లలను కొత్తగా స్కూళ్ళలో చేర్చడం, కాలేజీలకు పంపడం జరుగుతుంది గదా; ఇవిగో మావద్ద కాలేజి విద్యార్థినులకు, హైస్కూలు బాలికల అభిరుచులకు సరిపోయే అధునాతన నవనాగరిక రకాల గుడ్డలు

వెంకటగిరి సరిగె చీరలు -- సాదా చీరలు

కాంచీపురం - బెంగుళూరు పట్టురకాలు

లినన్, జార్జిట్ సిల్కులు

వివిధరకాల బార్డెట్టు గుడ్డలు

ఆలస్యమైతే అందవేమో!

వెంకటగిరిహాల్

ట్రంకురోడ్డు — నెల్లూరు.

ప్రొప్రయిటరు : కసరు వెంకటసుబ్బయ్య


## రకరకాల పాత్రలలో రాణిస్తున్నరామారావు: ‘పాలేరు’ చిత్రంలో శ్రీమతి జానకి

రామారావ్ అంటే యన్. టి. రామారావే. ‘పల్లెటూరిపిల్ల’, ‘షావుకారు’, ‘సంసారం’, ‘పాతాళభైరవి’ చిత్రాలలో ప్రధానపాత్రలు నటించిన, రామారావు ‘మల్లీశ్వరి’, ‘చంద్రహారం’ చిత్రాలలోకూడా ప్రధానపాత్రలు నటిస్తున్నాడు. ‘చంద్రహారం’ జానపదచిత్రం ఇందులో రామారావు నటించేపాత్ర ఇదివరకటి చిత్రాలలోని పాత్రలకంటే భిన్నమైంది. ‘మల్లీశ్వరి’ చారిత్రాత్మక చిత్రం. అందులోనూ రామారావు ఇంకో విధమైన పాత్రను పోషిస్తున్నాడు-అంటే వివిధ విధాలుగా తన నటనా నైపుణ్యం ప్రదర్శించి ప్రతిభాశాలి అనిపించుకొనే అవకాశం కలిగిందన్నమాట, రామారావుగారికి-అంతేగాదు వివిధ దర్శకుల నిర్వహణలో నటించాడన్నమాట.

ప్రసాద్, బి. ఏ. సుబ్బారావు, కె. వి. రెడ్డిగార్ల దర్శకత్వంలో రామారావును చూశాం. కామేశ్వరరావుగారి దర్శకత్వంలోనూ, బి. యన్. రెడ్డిగారి దర్శకత్వంలోనూ చూడబోతాం!

◆ ◆ ◆

గోపీచంద్ దర్శకత్వంలో తయారుగానున్న టి. కె. ప్రొడక్షన్సువారి “పాలేరు” చిత్రంలో నటించడానికి శ్రీమతి శంకరమంచి జానకిని బుక్ చేసారు. ఇదివరలో ఈ పాత్రకై శ్రీమతి కృష్ణకుమారిని బుక్ చేయ దలచినారట- ఆమెను బుక్ చేయకుండా జానకినే చేశారు. మరి మార్పు వుందదానేది భోగాతం.

పాలేరులో కృష్ణవేణి, టి. వి. రమణారెడ్డి, గోవిందరాజుల సుబ్బారావు హాస్యనటులు వల్ల రామమూర్తి, సీతారాం మొదలైనవారు నటిస్తారు. హీరో వేషానికి కొత్త ముఖం కోసం చూస్తున్నట్లు వినికిడి.

# ఊసుపోక...

# పాకిస్థాన్ కాశ్మీర్‌పై మళ్లీ దూకుతుందా?

# టిబెట్ ఎదురొమ్ముపై చైనా శాశ్వతముగా కుంపటి రాజబెట్టింది

## ఆ కుంపటిపొగలు భారతదేశానికి సోకకుండా వుండాలంటే కట్టుదిట్టమైన ఏర్పాటులు, ఒడంబడికలు వెంటనే జరగాలి

# ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు విస్తరణను అరికట్టడంలో అగ్రరాజ్యత్రయానికి కొత్త వివేకం కల్గింది!

## మిలటరీ రక్షణ లేకాదు; రాజకీయ చర్యలుకూడానట

నాట్యలోకనం

